చెరువుల పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలి: కలెక్టర్

విశాలాంధ్ర - పార్వతీపురం: జిల్లాలో చెరువుల పునరుద్ధరణకు జలవనరుల శాఖ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. జిల్లాలో జలవనరుల శాఖ, జీవనోపాధులపై అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జలవనరుల లభ్యత అధికంగా ఉన్నాయన్నారు. వాటిని సరైన రీతిలో పరిరక్షించుకోవడం వలన జల వనరులు పెరిగి, అత్యంత ఉపయోగకరంగా ఉంటుందని ఆయన చెప్పారు. దాదాపు 187 చెరువులు వంద ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణం కలిగి ఉన్నాయని, వాటిని సక్రమంగా వినియోగించడం వలన ప్రజల జీవన ప్రాణాలు మెరుగుపడుటకు అవకాశం ఉందని తెలిపారు. ప్రతి చెరువును జీ.పి.ఎస్ వ్యవస్థను ఉపయోగించి మ్యాపింగ్ చేయాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో ఉన్న 2915 చెరువులను పక్కాగా పరిరక్షించు కోవాలని, ఆక్రమణలు జరగకుండా చుట్టూ ట్రెంచ్‌లు కొట్టాలని ఆయన సూచించారు. వన్ దన్ వికాస్ కేంద్రాలు, నైపుణ్య అభివృద్ధి శిక్షణ, ఇతర శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు బలోపేతం చేయాలన్నారు. మండలాల వారీగా జాబ్ మేళాలు నిర్వహించాలని ఆయన అన్నారు. విశ్వ కర్మ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో

పార్వతీపురం సబ్ కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ అశుతోష్ శ్రీవాస్తవ, పాలకొండ సబ్ కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.రామచంద్రరావు, జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్, జలవనరులు శాఖ పర్యవేక్షక ఇంజనీర్ సుధాకరరావు, కార్యనిర్వహణ ఇంజనీర్ ఆర్.అప్పల నాయుడు, ఐటిడిఏ ఏపీవోలు జి.చినబాబు, ఏ.మురళీధర్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై.సత్యం నాయుడు, సీతంపేట గిరిజన సంక్షేమ, సాధికారిత అధికారి అన్నాదొర, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి.కరుణాకర్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి కె.సాయి కృష్ణ చైతన్య, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎస్.విజయ స్వరూప్, తదితరులు పాల్గొన్నారు.

జంపర కోట పెండింగ్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలి

విశాలాంధ్ర - పాలకొండ: జంపర కోట పెండింగ్ ప్రాజెక్టుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించి పనులు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు డిమాండ్ చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ మండలంలో జంపర్ కోట ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ధర్నా నిర్వహిం చారు. జంపర కోట గ్రామం వద్ద పెద్ద గెడ్డపై అప్పటి ముఖ్యమంత్రి కీర్తిశేషులు ఎన్టీ రామారావు 1988లో 2.5 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదించి పనులు చేపట్టగా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల 2006వ సంవత్సరం వరకు పనులు పూర్తి చేయక పోవడంతో అంచనా వ్యయం పెరిగి సుమారు 17 కోట్లకు చేరుకుందన్నారు.

కీర్తిశేషులు రాజశేఖర్ రెడ్డి ఈ ప్రాజెక్టుకు నిధులు ఇచ్చి పూర్తి చేస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఆ సమయంలో నిర్వాసితులకు ఇవ్వవలసిన పరిహారం, భూమికి సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని నిర్వాసితులు అభ్యంతరం చెప్పగా పనులు మధ్యలో ఆగిపోయాయన్నారు. ప్రాజెక్టు పనులు పూర్తి చేసి ఉంటే గిరిజనులు వ్యవసాయం ఎంతో

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం విజ్ఞప్తి

అభివృద్ధి చెంది ఉండేదన్నారు. ఎన్నికల ముందు వచ్చిన పవన్ కళ్యాణ్, నారా లోకేష్ దృష్టికి జంపర కోట సమస్యను వివరించామని ఆదుకుంటామని హామీ ఇచ్చారని, కావున ఇచ్చిన హామీని అమలు చేయుటకు వచ్చే బడ్జెట్లో ఈ ప్రాజెక్టుకు కావలసిన నిధులు కేటాయించి, పనులు చేయించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమఇంలో జంపర్ కోట గ్రామ సర్పంచ్ ఆరిక నారాయణ రావు, సంఘం జిల్లా సీనియర్ నాయకులు ద్వారపూడి అప్పలనాయుడు, పొట్నూరు శంకర్రావు, లక్ష్మణరావు, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర - జియ్యమ్మ వలస: మండలంలో గృహాలు మంజూరైన లబ్ధిదారులు గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ శంబంగి రమేష్ అన్నారు. మంగళవారం ఆయన గృహ నిర్మాణ శాఖ ఏఈ ఎల్.ఉమామహేశ్వరరావుతో కలిసి అలమండ పంచాయతీలో గల నిడగల్లు గూడ, నీలకంఠాపురం గ్రామాలలో గృహ నిర్మాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎం జన్‌మాన్ 2023 - 24 ఇళ్ల నిర్మాణం మార్చి 31లోగా పూర్తి చేయాలన్నారు.

ఉపాధి హామీ పనులపై సమీక్ష

విశాలాంధ్ర - వీరఘట్టం: వీరఘట్టంలో ఎంపీడీవో బి.వెంకట రమణ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. మండలంలో జరుగుతున్న పల్లె పండుగ పనులు, వ్యవసాయ నీటి కుంటల నిర్మాణాలు, పశువులశాలలు నిర్మా ణాలు, ప్రతి ఒక్క కుటుంబానికి వంద రోజులు పని దినాలు కల్పించడానికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షిం చారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జి.సత్యంనాయుడు పాల్గొన్నారు.

మన్యం బంద్ విరమణ

విశాలాంధ్ర - సీతంపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఆదివాసి చట్టాలను పరిరక్షించడం మా బాధ్యతని ఆదివాసి చట్టాల జోలికి పోమని, ప్రకటించడంతో మన్యం బంద్ తాత్కాలికంగా విరమించడం జరిగిందని ఆదివాసి జేఏసీ నాయకులు బిడ్డిక శ్రీనివాసరావు తెలిపారు. ఈ విజయం ఆదివాసీలకు ఎంతో తోడ్పాటును అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిడ్డిక అప్పారావు, బి.ఉమామహేశ్వరరావు, లక్ష్మణరావు, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

పైడిమారమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర - కురుపాం: కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం కురుపాం గ్రామ దేవత శ్రీ పైడిమారమ్మ అమ్మవారి ఆలయం నిర్మాణానికి ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఐఎవి ప్రసాద్ లాల్, లక్ష్మీ లాల్ దంపతులు 3 లక్షల 50 వేల రూపాయలు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పల్ల సింహాచలం నాయుడు మాష్టారు లక్ష రూపాయలను, బూరుబు పైడిరాజు రెండు లక్షల రూపాయల విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్, రంజిత్ కుమార్, బాలకృష్ణ, వంశీ, పోలినా యుడు, బుజ్జి, సాయి ఉమా, రామకృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: స్థానిక మున్సిపల్ కమిషనర్‌గా సిహెచ్ వెంకటేశ్వర్లు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధుల సహాయ సహకారాలతో పట్టణాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. బాధ్యతలు చేపట్టిన నూతన కమిషనర్‌కి మేనేజర్ జి.లక్ష్మి, డీఈ శ్రీనివాసరాజులతో సహా అధికారులు, ఉద్యోగులు అభినందనలు తెలిపారు. కొండపల్లి గ్రేడ్ 2 కమిషనర్‌గా గతంలో విధులు నిర్వహించడం జరిగిందన్నారు. నూతన కమిషనర్‌కు అసిస్టెంట్ ఇంజనీర్లు సన్యాసిరావు, అప్పారావు, శ్రీనివాసరావు, రెవెన్యూ అధికారి రూబేన్, జేఏవో అశోక్, శానిటరీ ఇన్స్పెక్టర్ కెవివి రాజు, రెవెన్యూ ఇన్స్పెక్టర్‌లు ఈశ్వరరావు, వినయ్, పరిపాలన, శానిటరీ, ప్రణాళిక విభాగం, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది అభినందనలు తెలిపారు.

గంజాయి నిర్మూలనకు పటిష్ట చర్యలు

విశాలాంధ్ర - పాచిపెంట: గంజాయి అక్రమ రవాణాను అరికట్టడమే ప్రభుత్వ ధ్యేయమని అందుకోసం ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని పార్వతీపురం మన్యం జిల్లా సభ డివిజన్ పోలీస్ అధికారి అంకిత సురాన అన్నారు. మండల కేంద్రమైన పాచిపెంట పోలీస్ స్టేషన్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మాతుమూరు గోగడ వలస సమీపంలో గల గ్రీన్ ఫీల్డ్ రహదారి బ్రిడ్జి కింద గుర్తు తెలియని వ్యక్తులు స్విఫ్ట్ డిజైర్ కారు ఉందని పోలీసులకు సమాచారం వచ్చిందని ఆ మేరకు సాలూరు సిఐ రామకృష్ణ, పాచిపెంట ఎస్సై వెంకట సురేష్ అక్కడికి వెళ్లి కారును పరిశీలించగా గంజాయి ఉందని గుర్తించారన్నారు. ఆ కారులో గంజాయి నాలుగు ప్లాస్టిక్ గోనెలతో 153.62 కేజీలు దీని విలువ 15 లక్షలు రూపాయలు ఉన్నట్లు విలేకరులకి ఆమె తెలిపారు. జాతీయ రహదారి 26 నెంబర్‌లో కోనవలస చెక్‌పోస్టును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సాలూరు ఎం.వి.ఐ ప్రసాదు, సాలూరు టౌన్ సిఐ అప్పలనాయుడు, రూరల్ సీఐ రామకృష్ణ, పాచిపెంట ఎస్సై వెంకట సురేష్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తిచేయాలి

విశాలాంధ్ర - సీతానగరం: రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్ తెలిపారు. మండల వ్యవ సాయ అధికారి అవినాష్ ఆధ్వర్యంలో కాసాపేట, గుచ్చిమి గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో ఆయన పరిశీలించి మాట్లాడారు. రైతులు ప్రతీ ఒక్కరు ఈ పోర్టల్‌లో తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రైతులు వారి పాస్ పుస్తకాలు అనుసంధానం జరిగిన ఆధార్, మొబైల్ నంబర్ తీసుకొని ఆర్ఎస్‌కె సిబ్బంది వద్ద ఓటీపీ సహాయంతో లేదా నేరుగా బయోమెట్రిక్ విధానం ద్వారా రైతుకు 11 అంకెలతో ఒక నెంబర్ వస్తుందని, ఈ నెలాఖరు లోపు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విఏఏలు, రైతులు పాల్గొన్నారు.

రహదారి భద్రత నియమాలు పాటించాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: రహదారి భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా రవాణా శాఖధికారి టి.దుర్గాప్రసాద రెడ్డి అన్నారు. చినమేరంగి పోలీస్ స్టేషన్ జంక్షన్‌లో రహదారి ప్రమాదాలపై ఆటో డ్రైవర్లకు, తిరుమల సాయి స్కూల్ యాజమాన్యంకు, వాహన దారులకు అవగాహన కల్పిస్తూ ట్రాఫిక్ నియమాలును పాటించాలని సూచించారు. రహదారి భద్రత నియమాలను పాటించకపోతే వాటి వలన జరిగే రహదారి ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ వారితో రహదారి భద్రత నియమాలను పాటిస్తామని, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు తమ వంతు కృషి చేస్తామని ఆటో యూనియన్స్‌తో ప్రతిజ్ఞ చేయించడం జరిగిందన్నారు. ద్విచక్ర వాహనాన్ని నడిపే వ్యక్తి తప్పనిసరిగా ఐఎస్ఐ మార్క్ కలిగిన హెల్మెట్ ధరించాలి అన్నారు. అతివేగంగా వాహనాన్ని నడపరాదని, ద్విచక్ర వాహనంపై త్రిపుల్ రైడింగ్ చేయకూడదని, మద్యం సేవించి, సెల్ ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాన్ని నడపరాదని సూచించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎం.వి ఇన్స్పెక్టర్ జి. సత్యనారాయణ, సహాయ ఇంధన శకట తనిఖీదారులు ఎన్.రమేష్ కుమార్, ఎఎస్ఐ కాసలు, కానిస్టేబుల్స్, హెూంగార్డ్స్ పాల్గొన్నారు.

విద్యా బోధనలో ఉదాసీనత ఉపేక్షించను

కలెక్టర్ దినేష్ కుమార్

విశాలాంధ్ర - చింతపల్లి: అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, చింతపల్లి ఏ ఎస్ పి నవ జ్యోతి మిశ్రాలు జీకే వీధి మండలంలో బుధవారం సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా జర్రెల చేరుకున్న ఆయన అక్కడి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ వసతి గృహాన్ని సందర్శించి ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడి వసతి గృహ పాఠశాలలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్య అందుతున్న తీరుపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో సహ పంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత ఆదర్శ రైతు అడపా విష్ణుమూర్తిని కాఫీ సాగు, మార్కెటింగ్ తీరు తెన్నులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులను తరగతుల వారీగా వారు నేర్చుకున్న, అందుతున్న విద్య పై ప్రశ్నించి ఆశించిన రీతిలో, విద్యాబోధన జరగకుంటే చర్యలు ఉంటాయని ఉపాధ్యాయులను హెచ్చరించారు. అదే క్రమంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆయన అక్కడ వైద్యులు, వైద్య సిబ్బందితో మాట్లాడారు. పిహెచ్‌సిలోని మందుల నిల్వ గది, వార్డును పరిశీలించి మాట్లాడారు. ఈ పర్యటనలో జీకే వీధి మండల అభివృద్ధి అధికారి ఉమా మహేశ్వరరావు, ఈవోపీఆర్డీ పాపారావు పాల్గొన్నారు.

డిప్యూటీ వార్డెన్‌పై సస్పెన్షన్ వేటు

పలువురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీస్

విశాలాంధ్ర - చింతపల్లి/జీకే వీధి :- అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ జీ కే వీధి మండలంలో బుధవారం ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా జెర్రెల గ్రామంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఆయన వసతి గృహ నిర్వహకునిపై విద్యార్థులు ఫిర్యాదులు చేయడంతో వసతి గృహ అధికారి (డిప్యూటీ వార్డెన్) శెట్టి చంద్రశేఖర్‌ను సస్పెండ్ చేయడంతో పాటు పాఠశాలలో పలువురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీస్‌లు జారీ చేశారు.

హైవే డ్రైనేజీ నిర్మాణంలో నాణ్యత లోపం...?

నిర్మాణం చేసిన కొద్ది రోజులకే బీటలు...?

చోద్యం చూస్తున్న హైవే అధారిటీ అధికారులు

విశాలాంధ్ర - పాడేరు: ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నేషనల్ ఎన్‌హెచ్-5 నేషనల్ హైవే కాల్వ నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించడం లేదు. పాడేరు మండలంలో గల చింతలవీధి సమీపంలో గల ఐటీడీఏ హెచ్‌పి పెట్రోల్ బంక్ సమీపంలో నిర్మాణం చేస్తున్న డ్రైనేజ్ పగుళ్ళు వచ్చాయి. కేవలం గుత్తేదారుడు నిర్లక్ష్యం, హైవే అథారిటీ అధికారులు పర్యవేక్షణ లోపం వల్లే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని పలువురు బహిరంగనే చర్చించుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి నాణ్యత లోపాలు పాటిస్తూ నిర్మాణాలు చేపట్టాలని గుత్తేదారులకు ఆదేశాలు ఉన్నప్పటికీ అవేమీ పట్టకుండా గుత్తేదారుల ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపట్టి లక్షలాది రూపాయలు గుత్తేదారుల జేబుల్లో నింపుకుంటున్నారు. ఇటువంటి నాణ్యత లేని నిర్మాణాలు చేపడుతున్న గుత్తేదారులను బ్లాక్ లిస్టులో పెట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేసి నాణ్యత లోపం లేకుండా డ్రైనేజీలు నిర్మాణాలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

మన్యం బంద్ విజయవంతం

విశాలాంధ్ర - అనంతగిరి: గిరిజన ప్రాంతంలో 1/70 యాక్ట్‌ను పటిష్టంగా అమలు చేయాలని మంగళవారం అఖిల పక్షం పిలుపుమేరకు చేపట్టిన ఏజెన్సీ బంద్ విజయవంతం అయిందని మండల వైసీపీ అధ్యక్షులు కొర్రా సూర్యనారాయణ తెలిపారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ స్పీకర్ 1/70 యాక్ట్ సవరించాలని వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. యాక్ట్‌ను సవరిస్తే గిరిజనుల బ్రతుకులు చిన్నాభిన్నం అవుతాయని భావించి బంద్ చేపట్టినట్లు తెలిపారు. ఈ బంద్‌లో వైసీపీ ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, పిసా కమిటీ సభ్యులు, మండల గ్రామ స్థాయి పార్టీ నాయకులు ప్రతి ఒక్కరూ పాల్గొన్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సీలేరు బస్సు షెల్టర్‌పై నిర్లక్ష్యమేల...!

విశాలాంధ్ర - సీలేరు: జీకేవీధి మండలం సీలేరు మార్కెట్ రోడ్డులో ఎన్నో సంవత్సరాలుగా ఉన్న మరుగుదొడ్లు, బస్సు షెల్టర్ శిధిలావస్థకు రావడంతో 2023 అప్పుడు ఎంపీ గొట్టేటి మాధవి స్వయంగా వచ్చి చూసి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేశారని, ఆ పనులు 2024లో అగ్రిమెంట్ కూడా చేసుకోవడం జరిగిందన్నారు. జెన్కో అధికారులు అనుమతులు ఉన్నప్పటికీ నేటి వరకు పనులు ప్రారంభించకపోవడం ఆశ్చర్యంగా ఉందని స్థానిక వైసీపీ నాయకులు అన్నారు. ప్రజలు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించుకోకపోవడం చాలా దారుణమని అన్నారు ఇప్పటికైనా సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు స్పందించి పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయించాలని కోరారు లేనిచో జిల్లా కలెక్టర్ గారి దగ్గరకి స్వయంగా వెళ్లి ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు నాళ్ల వెంకటరావు, పేలూరి బుజ్జి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షురాలు స్వర్ణలత, కిలో మోహన్ రావు, దొంబు, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

పరశురాంని సన్మానించిన వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: దుంబ్రిగూడ మండల నూతన వైసీపీ మండల అధ్యక్షుడు వి.పరశురాంని స్థానిక వైసీపీ శ్రేణులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిష్టానం ఆదేశాలకు అనుగుణంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మండల అధ్యక్షులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. మండల అధ్యక్షుడు పరశురాం మాట్లాడుతూ ఈ బాధ్యతను అప్పగించిన అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, అల్లూరి జిల్లా వైసీపీ అధ్యక్షులు పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రావురాజు, ఎమ్మెల్సీ కుంభ రవిబాబు, ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్పర్సన్ సుభద్రలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు, సర్పంచులు వి.వెంకట్రావు, నాగేశ్వరరావు, మండల మహిళా నాయకురాలు వి.భవిత, మండల సీనియర్ నాయకులు కృష్ణా రావు, సింహాచలం, నరేష్, ఎంపీటీసీ సభ్యులు రామారావు, తుమ్మనాద్, వైసిపి అరుకు నియోజక వర్గం సోషల్ మీడియా కన్వీనర్ నర్సింగ్ రావు, మాజీ ఎంపీటీసీ రాందాస్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

13 నుండి పీసా చట్టంపై శిక్షణ తరగతులు

విశాలాంధ్ర - జీకే విధి: పీసా కమిటీలో ఎన్నుకోబడిన చైర్మన్‌లు, వైస్ చైర్మన్, సెక్రటరీ, ఎంపీటీసీ, సర్పంచులు, ఎంపీపీ, జెడ్పీటీసీలు, 9మంది లైన్ డిపార్ట్మెంట్ వారికి 13వ తేదీన శిక్షణ జరుగుతుందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 14, 15 తేదీల్లో సచివా లయాల వార్డు మెంబర్ల సచివాలయం సిబ్బందికి, 17 నుండి 22 తేది వరకు ఎస్‌హెచ్‌జి గ్రూపులకు శిక్షణ ఉంటుందన్నారు.

నేడు రామరాజుపాలెంలో మరిడిమాంబ జాతర

విశాలాంధ్ర - కొయ్యూరు: మండలంలోని పి.మాకవరం పంచాయతీ రామరాజుపాలెం గ్రామంలో గ్రామ దేవత మరిడి మాంబ జాతర మహోత్స వాలను ఈనెల 13న నిర్వహిం చేందుకు ఆలయ ఉత్సవ కమిటీ అన్ని ఏర్పాట్లను చేసింది. గ్రామంలో విద్యుత్ అలంకరణ చేశారు. గురువారం గ్రామంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

జీసీసీ డిపోను తనిఖీ చేసిన జేసీ

విశాలాంధ్ర - పాడేరు: మండలంలోని కిండంగి జీసీసీ డిఆర్ డిపోను ఐటీడీఏ ఇన్‌చార్జి ప్రాజెక్ట్ అధికారి, జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె.అభిషేక్ గౌడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిత్యావసర సరుకులు నిల్వలను, బియ్యం నిల్వలను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారులు బి.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలు పరిష్కరిస్తాం

విశాలాంధ్ర - జి.మాడుగుల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పిజిఆర్ఎస్ మీకోసం కార్యక్రమం జి.మాడుగుల తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి మంగళవారం నిర్వహించడం జరుగుతుందని తహశీల్దార్ జి.రాజ్ కుమార్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ సంబంధిత సమస్యలపై ఎటువంటి సమస్యలున్నా లబ్ధిదారులు మంగళవారం అర్జీలను సమర్పించుకోవచ్చని, అర్జీలను స్వీకరించిన అనంతరం ఆన్లైన్‌లో నమోదు చేసి వెంటనే పరిష్కార దిశగా చర్యలు చేపడతామన్నారు.

అండమాన్ నుండి అరుణాచల్ వరకు అమెజాన్ ప్రత్యేక ఫార్మసీ సేవలు

విశాలాంధ్ర - పాడేరు: అండమాన్స్ నుండి అరుణాచల్ వరకు ప్రత్యేక ఫార్మసీ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చినట్టు అమేజాన్ ఫార్మసీ ప్రతినిధి వెల్లడించారు. వాస్తవమైన నిరంతర అనుభవాన్ని కేటాయించడానికి కృషి చేస్తోందని, భారతదేశ వ్యాప్తంగా ఇంటి వద్ద డెలివరీలతో ఇంటి నుండి సౌకర్యవంతంగా ఆన్ లైన్‌లో మందులు ఆర్డర్ చేసే సదుపాయాన్ని అమెజాన్ ఫార్మసీ అందిస్తోందన్నారు. ధృవీకరించబడిన విక్రేతల ద్వారా, ప్రిస్క్రిప్షన్ మందులు, ఓటిసి మందులు, వైద్య పరికరాలు, సప్లిమెంట్స్, ఆరోగ్య ఉత్పత్తుల యొక్క విస్తృతమైన ఎంపికను అన్వేషించవచ్చునని అమెజాన్ వారి దేశవ్యాప్తంగా ఉన్న లాజిస్టిక్స్ నెట్ వర్క్‌ను ఉపయోగిస్తూ, కస్టమర్లు ఇప్పుడు ప్రముఖ మెట్రోలు టియర్ 2 నగరాలు సహా 23 పట్టణాలలో అందుబాటులో ఉన్న అదే రోజు డెలివరీతో విస్తృత శ్రేణి మందులను పొందవచ్చునని చెప్పారు.

అంగన్వాడీలలో మెనూ పక్కాగా అమలు చేయండి

విశాలాంధ్ర - పాడేరు: పోషకాహార లోపం ఉన్న చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పోషకాహారం అందించాలని ఐటీడీఏ ఇన్చార్జి పీఓ, జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె.అభిషేక్ గౌడ ఆదేశించారు. బుధ వారం ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో 11 మండ లాల సీడీపీఓలతో అంగన్వాడీ సేవలపై సమావేశం నిర్వహించి మాట్లాడారు. అంగన్వాడీలలో మెనూ సక్రమంగా అమలు చేయాలని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలకు నిత్యావసర సరుకులకు సకాలంలో ఇండె ంటు పెట్టాలన్నారు. టేక్ హోం రేషన్ గర్భవతులు, బాలింతలు సక్రమంగా వినియోగించు కునే విధంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అంగన్వాడీలకు సరఫరా చేస్తున్న పాలు, గుడ్ల నాణ్యతలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పి.డి. ఎన్.సూర్యలక్ష్మి, 11 మండలాల సీడీపీఓలు, తదితరులు పాల్గొన్నారు.

పత్రికా విలేఖర్లు కావలెను

విశాలాంధ్ర తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఈక్రింది మండలాలు మారేడుమిల్లి, రంపచోడవరం, ప్రాంతాలకు అనుభవం గల విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెం.
7989138129,
7386603589

ఇసుక ట్రాక్టర్ బోల్తా: డ్రైవర్ మృతి

విశాలాంధ్ర - కొయ్యూరు: ఇసుక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడిన ఘటన మండలంలో నడింపాలెం వంతెన వద్ద చోటు చేసుకుంది. వీటికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి భట్టవనుకులు పంచాయతీ గన్నర్లపాలెం గ్రామానికి చెందిన సెదల పెద్దబ్బాయి (36) వ్యక్తి నడింపాలెం వంతెన వద్ద గల కాలువలో నుండి ఇసుక లోడుతో వస్తుండగా గొప్పు ఎక్కుతుండగా ట్రాక్టర్ వెనుకకు బోల్తా పడిన సంఘటనలో ఇంజన్‌కు ట్రక్కుకు మధ్యలో ఇరుక్కొని అక్కడికక్కడే డ్రైవర్ పెద్దబ్బాయి మృతి చెందారు. మృతి చెందిన వ్యక్తికి భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు. దీనిపై కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ

సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిషోర్ వర్మ తెలిపారు.

పాఠశాలల విలీనంలో పొరపాట్లకు తావివ్వరాదు

కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర - పార్వతీపురం: ప్రభుత్వ పాఠశాలల విలీన ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లకు తావివ్వరాదని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ విద్యాశాఖాధికారులకు స్పష్టం చేశారు. జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న క్లస్టర్స్ పాఠశాలల మ్యాపింగ్, తదితర అంశాలపై బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. పాఠశాలల విలీన ప్రక్రియ విధానంతో విద్యా వ్యవస్థ మరింత బలోపేతం కానుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మండల విద్యాశాఖాధికారులు ఎటువంటి పొరపాట్లకు అవకాశం లేకుండా నిబంధనల మేరకు క్లస్టర్ స్కూల్స్ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే రూపొందించిన నివేదికను పునఃపరిశీలన చేసుకొని ముందుకువెళ్లాలని విద్యాశాఖాధికారులను కోరారు. దీంతో విద్యార్థుల్లో సామాజిక అంతరాలు తొలగాలని, విద్యా వ్యవస్థ మెరుగు పడాలని ఆకాంక్షించారు. బంగారు భవిత కార్డులో (విద్యార్థుల సమగ్ర విద్య ఆరోగ్య నివేదిక) గతేడాది అక్టోబరు నుంచి విద్యార్థుల అనీమియా, బరువు, హెచ్.బీ వివరాలను గ్రేడు విధానంలో విభజించి పక్కాగా నమోదు చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. విద్యార్థుల్లో రక్తహీనతను పూర్తిగా నివారించి రక్తహీనత రహిత జిల్లాగా రూపుదిద్దేందుకు అందరూ చిత్తశుద్ధితో కృషి చేయాలని పేర్కొన్నారు.

పాఠశాలల్లో న్యూట్రి గార్డెన్ పెంపకాలపై దృష్టిసారించాలని అన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, జిల్లా విద్యా శాఖాధికారి డా.ఎన్.తిరుపతినాయుడు, సమగ్ర శిక్ష అదనపు సమన్వయకర్త తేజేశ్వరరావు, ఉప విద్యాశాఖాధికారులు డి.రాజ్ కుమార్, పి.కృష్ణమూర్తినాయుడు, ఎంఈవోలు తదితరులు పాల్గొన్నారు.

జనజీవన స్రవంతిలో మావోయిస్టు మైథా ఆర్.పి.సి మిలిషియా ఇన్‌చార్జి

విశాలాంధ్ర - చింతూరు: సిపిఐ మావోయిస్టు పార్టీ, మైథా ఆర్.పి.సి మిలిషియా ఇన్చార్జి అయిన కూరం సంతు (25) జనజీవన స్రవంతిలో కలిశారు. ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రం, సుక్మ జిల్లా, కొంట పోలీస్ స్టేషన్ పరిధి, మైథా పంచాయతీ, దుర్మ గ్రామస్థుడు అయిన సంతు రంపచోడవరం ఓఎస్‌డి జగదీష్ అడహళ్లీ, చింతూరు ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా, పి.దివాకర్, అసిస్టెంట్ కమాండెంట్ ఎదుట బుధవారం లొంగిపోయాడు. ప్రభుత్వం కల్పిస్తున్న అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని, జనజీవన స్రవంతిలో కలిసి వ్యక్తిగతంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంకజ్ కుమార్ మీనా, టి.దుర్గాప్రసాద్, యస్ఐ రమేష్, దివాకర్, ఈ కోయ్ పాల్గొన్నారు.

రామినాయుడువలసలో రబీ డ్రై షోయింగ్

జిల్లా ప్రకృతి వ్యవసాయ డిపిఎం షణ్ముఖరాజు

విశాలాంధ్ర - జియ్యమ్మవలస: మండలంలోని పెదమేరంగి పంచాయితీ రామినాయుడు వలసలో వైకుంటపు త్రినాథ పొలంలో రబీ డ్రైషోయింగ్ షోలో భాగంగా జిల్లా డిపిఎం షణ్ముఖరావు నువ్వుల పంటలో ముల్లంగి, గోంగూర, చిక్కుడు, బెండ, కొత్తిమీర, మొదలగు పంటలను పరిశీలించారు. పంట మార్పిడి విధానం ద్వారా వరి తరువాత అపరాలు నువ్వులతోపాటు అదనపు ఆదాయం కోసం పలు పంటలు వేయడం వలన రైతులు త్వరితగతిగా అభివృద్ధి చెందడం జరుగుతుందని, ఇలా చేయడం వలన ఇంటి అవసరాలు తీర్చుకోవడానికి కాకుండా, ప్రకృతిని పరిరక్షించడం, మొక్కలలో జీవ వైవిధ్యం పెంపొందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి బి.లత, పార్వతి, రైతులు వేమల పోలినాయుడు, ఎం.గౌరునాయుడు, మరడాన శివున్నాయుడు, మరడాన గౌరునాయుడు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు అండగా టీడీపీ

విశాలాంధ్ర - జి.మాడుగుల: మండల కేంద్రంలో టీడీపీ పార్టీ శ్రేణులు సమావేశమయ్యారు. టీడీపీ పార్టీ గిరిజనుల అభివృద్ధి కోరుకునే పార్టీ అని తెలిపారు. గిరిజన ప్రాంత అభివృద్ధి కోసం గిరిజనులకు జీవో నెంబర్ 3 తీసుకువచ్చి గిరిజన ప్రాంతంలో గిరిజనులకే పూర్తిగా ఉద్యోగ అవకాశాలు ఉండే విధంగా చేసిందని గుర్తు చేశారు. నేడు రాజ్యాంగ ప్రకారం ప్రతిపక్ష హోదా పొందలేని వైసీపీ ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రభుత్వంపై గిరిజన ప్రాంతంలో గిరిజనులకు లేనిపోని అపోహలు సృష్టించి 1/70 చట్టాన్ని రద్దు చేస్తున్నారని ప్రచారం చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సోమేలి చిట్టిబాబు, సాంస్కృతిక విభాగ అధ్యక్షులు సమిరెడ్డి నాగబ్బాయి, వలసీ కృష్ణా మూర్తి, యూనిట్ ఇన్చార్జి సెగ్గ కొండల రావు, బోయినీ బాబురావు, రేగం అప్పలరాజు, మదుల బాలకృష్ణ, రెగం సన్యాసిరావు, బైసెట్టి చిన్నులదొర, సోమేలి కొండ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు స్థానికంగా ఉండేందుకు వసతి సౌకర్యాలేవి

ప్రశ్నిస్తున్న వివిధ శాఖల ఉద్యోగులు

విశాలాంధ్ర - చింతపల్లి: ఉద్యోగ రీత్యా ఎక్కడెక్కడి నుంచో వచ్చి విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ఉండేందుకు వసతి సౌకర్యం లేని కారణంగా తాము ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అటు అధికారులు ఇటు పాత్రికేయులు తమ వంతు కృషి చేయాలని స్థానిక ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది కోరారు. ఈ మధ్యకాలంలో స్థానిక ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పత్రికా ముఖంగా ప్రచురిస్తున్న పాత్రికేయులు, ఈ పరిస్థితుల నేపథ్యంలో తరచూ ఆసుపత్రి పర్యవేక్షక అధికారులను మారుస్తున్న ఉన్నతాధికారులు ఎక్కడెక్కడ నుంచో వచ్చి ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న తాము వసతి, తదితర సౌకర్యాలు లేక ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించకపోవడం, గత్యంతరం లేక సుదూర ప్రాంతాలలో ప్రైవేట్ గృహాలలో అధిక అద్దెలు చెల్లించి రాకపోకలు చేయవలసిన పరిస్థితులు ఉన్నాయన్నారు. వంద పడకల ఆసుపత్రిగా 24/7 సేవలు అందించాలని సూచిస్తున్న ఉన్నతాధికారులు వైద్యులు, వైద్య సిబ్బంది ఉండేందుకు ఎటువంటి వసతి సౌకర్యాలు కల్పించలేదన్నారు. పాత్రికేయులు సైతం ఈ విషయాన్ని గమనించాలన్నారు. ఎన్నో ఏళ్ల పాటు తాము వైద్య విద్యను అభ్యసించింది ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకేనని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలన్నారు. స్థానికంగా వసతి సౌకర్యాలు లేకనే ఇతర శాఖల ఉద్యోగులు మైదాన ప్రాంతాల నుండి రాకపోకలు సాగిస్తున్నారని, 24/7 అత్యవసర సేవల పేరిట వైద్యులు, వైద్య సిబ్బంది మాత్రమే గత్యంతరం లేక ప్రైవేటు గృహాలకు అధిక అద్దెలు చెల్లిస్తూ అసౌకర్యాల నడుమ జీవనం సాగిస్తూ సేవలు చేస్తున్నప్పటికీ అపకీర్తి మూటగట్టుకోవలసిన దుస్థితి దాపురిస్తుందని అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉద్యోగులు స్థానికంగా ఉండేందుకు వసతి సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు పత్రికా ముఖంగా పాత్రికేయులు తమ వంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా ఉద్యోగులు కోరారు.

1/70 చట్టం మార్చే ఆలోచన ప్రభుత్వాలకు లేదు

బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు

విశాలాంధ్ర - పాడేరు: గిరిజన ప్రాంతాల్లో 5వ షెడ్యూల్‌లో గిరిజన చట్టాలకు భంగం కలిగే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించదని, 1/70 చట్టం సవరణ చేసే ఆలోచన లేదని బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం బీజేపీ రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశం విశాఖపట్నం బీచ్ రోడ్డులో గల బీజేపీ కార్యాలయంలో జరిగింది. 1/70 యాక్ట్‌ను పరిరక్షిస్తామని, ఆదివాసి చట్టాలను పటిష్టంగా అమలు చేయడానికి బీజేపీ రాష్ట్ర అధిష్టానం కట్టుబడి ఉందన్నారు. గిరిజనులు ఎవరు ఆందోళన చెందవద్దని, ఇది కేవలం వైసీపీ నేతలు విషప్రచారం తప్ప మరొకటి కాదన్నారు. గిరిజనులకు మెరుగైన సంక్షేమం అందిస్తూ వారి జీవన ప్రమాణాలు మెరుగు పరిచే దిశగా ఎన్డీయే ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర, జిల్లా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

60 మంది రోగులకు పాలు, పండ్లు పంపిణీ

విశాలాంధ్ర - చింతూరు: ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకెసిటి ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ జన్మదినోత్సవం సందర్భంగా బుధవారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 60 మంది రోగులకు పాలు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ కోటిరెడ్డి మాట్లాడుతూ జమాల్ ఖాన్ ట్రస్ట్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారని దీనిలో భాగంగా ఆసుపత్రిలో తాగునీటి సమస్యను అడిగిన వెంటనే 60 వేల రూపాయలను ఖర్చు చేసి బోర్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు టి.జ్యోత్స్నప్రియ, భవాని, ఈఎన్టి స్పెషలిస్ట్, ఎముకల కళ్ళ శస్త్ర చికిత్స నిపుణులు వై.కృష్ణ కౌశిక్ రెడ్డి, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ ఎల్.శ్రీహర్ష, ఎం.సాయి కిషోర్, జనరల్ మెడిసిన్ నిపుణులు ఎస్.శశికళ స్త్రీల వైద్య నిపుణులు, వైవి. రమణరావు, స్త్రీల వైద్య నిపుణు, కే భరద్వాజ్, సాధారణ వైద్య నిపుణులు ఎంబిబిఎస్, ట్రస్ట్ సభ్యులు ఎస్కే రసూల్, ఎస్కే రియాజ్, రాచూరు చంద్రశేఖర్, అజీజ్, షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

అనధికార వ్యక్తుల ఆధీనంలో ప్రభుత్వ క్వార్టర్‌లు

- వెంటనే ఖాళీ చేయించాలి: టీడీపీ

విశాలాంధ్ర - చింతపల్లి: వివిధ శాఖలకు చెందిన క్వార్టర్స్‌లలో అనధికారికంగా ఉన్న వారిని ఖాళీ చేయిస్తే ఈ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ఉండేందుకు వెసులుబాటు కలుగుతుందని టీడీపీ మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు అన్నారు. ఆ పార్టీ అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద్ లతో కలిసి ఆయన మాట్లాడుతూ మండలంలో వివిధ శాఖలకు చెందిన క్వార్టర్స్ ఉన్నప్పటికీ కనీసం ఆయా శాఖలకు చెందిన ఉద్యోగులకు కూడా అవి ఉపయోగపడటం లేదన్నారు. ఆయా క్వార్టర్స్‌లలో ప్రైవేటు వ్యక్తులు పాగా వేయడం వలన స్థానికంగా ఉండవలసిన ఉద్యోగులు వసతి సౌకర్యం లేక మైదాన ప్రాంతాల నుండి రాకపోకలు చేస్తున్నారన్నారు. ఉద్యోగులే గాక డివిజనల్, మండల స్థాయి అధికారులు సైతం ఇదే విధానాన్ని అవలం బిస్తుండడంతో అనుకున్న సమయానికి సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోగా జఠిలమయ్యే పరిస్థితులు తలెత్తుతున్నాయన్నారు. ఇటువంటి అనధికారిక వ్యక్తులు ఉండే క్వార్టర్‌లను ఖాళీ చేయించి ఉద్యోగులు

ఉండేందుకు అవకాశం కల్పిస్తే మండలంలో పనిచేసే ఉద్యోగులంతా మైదాన ప్రాంతాల నుండి రాకపోకలు సాగించవలసిన అవసరం ఉండదని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. స్థానికంగా ఐటీడీఏకు చెందిన క్వార్టర్స్, డైరీ ఫారం, రహదారులు భవనాల శాఖకు చెందిన, మండల రెవెన్యూ శాఖకు, మండల పరిషత్ అభివృద్ధి శాఖకు చెందిన క్వార్టర్స్ ఉన్నప్పటికీ ఆయా శాఖల అధికారుల ఉదాసీన వైఖరి కారణంగా వాటిలో ప్రైవేటు వ్యక్తులు చేరి అద్దెలు కూడా చెల్లించకుండా సొంత గృహాల మాదిరిగా వాడుకుంటున్నారని వారు ఆరోపించారు.

60 మంది గర్భిణీలకు ప్రేమామృత ప్రసాదం

విశాలాంధ్ర - జియ్యమ్మవలస: మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 60 మంది గర్భిణీలకు శ్రీ సాయి ప్రేమామృత ప్రసాదాన్ని శ్రీ సత్య సాయి భజన మండలి కన్వీనర్ కోలక నాగరాజు ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యసాయి సేవలో ప్రతి ఒక్కరూ తరిస్తూ ఆయన అనుగ్రహం పొందాలని, ప్రతి ఒక్కరూ ప్రేమ, దయ, కరుణ కలిగి ఉండాలని కోరారు. ఈ ప్రేమామృత ప్రసాదానికి కావలసిన ఖర్చును సాయి భక్తులు పువ్వల చిన్నం నాయుడు, సింహాద్రి చాణక్యులు సమకూర్చారని నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ సాయి ప్రసన్న, ఆసుపత్రి సిబ్బంది, సాయి భక్తులు పాల్గొన్నారు.

నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

విశాలాంధ్ర - గంగవరం: రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్, ఎమ్మెల్సీ ఎన్నికల పర్యవేక్షకులు దాడి రత్నాకర్ గంగవరం మండలంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరానికి మద్దతు తెలుపుతూ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా గంగవరం మండలంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. 13వ తేదీ ఉదయం 10.00 గంటలకు జడేరు, 11.00 గంటలకు గంగవరం, మధ్యాహ్నం 12.00 నెల్లి పూడి, మధ్యాహ్నం 2.00 గంటలకు మొల్లేరు, మధ్యాహ్నం 3.00 గంటలకు పిడతమామిడి, సాయంత్రం 4.00 గంటలకు జగ్గంపాలెం గ్రామాల్లో పాల్గొననున్నారు.

ఎమ్మెల్యే విజయ్ చంద్రకు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

విశాలాంధ్ర - పార్వతీపురం: పార్వతీపురం నియోజకవర్గంలో గత 8నెలలుగా అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్ళుగా ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పనిచేస్తున్నారని నియోజకవర్గంలోని టిడిపి కీలకనేతలు తెలిపారు. బుధవారం వైకెఎం వద్ద తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంను నిర్వహించారు. నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేయడంతో పాటు కార్యకర్తలకు, ప్రజలకు,నాయకులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలను ఎమ్మెల్యే విజయ్ చంద్ర అందజేస్తున్నారని తెలిపారు. గోశాలలు, బిటి రోడ్ల నిర్మాణాలు, లింకు రోడ్ల నిర్మాణాలు, సిసి రోడ్ల నిర్మాణాలు తదితర అభివృద్ధి కార్యక్రమాలను పెద్దఎత్తున చేస్తున్నారని తెలిపారు. ఎన్నడు నియోజకవర్గానికి మంజూరు కానీ అభివృద్ధి పనులను మంజూరు చేయించడంతో పాటు పనులు సకాలంలో జరిగేలా ఎమ్మెల్యే నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు.అటువంటి ఎమ్మెల్యేపై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది లేనిపోని ప్రకటనలు చేయిస్తున్నారని తెలిపారు. ఈసమావేశంలో పార్వతీపురం పట్టణ, పార్వతీపురం, సీతానగరం, బలిజిపేట మండలాలకు చెందిన క్రియాశీలక నాయకులు ,పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు గొట్టాపు వెంకటనాయుడు, బార్నాల సీతారాం, రవికుమార్, మజ్జి వెంకటేష్, పెంకి వేణుగోపా లనాయుడు, పెంట సత్యంనాయుడు, రౌతు వేణుగోపాలనాయుడు, బోను చంద్రమౌళి, గొరజాన చంద్రమౌళిలు, కౌన్సిలర్లు బడే గౌరునాయుడు, కోరాడ నారాయణరావు, కోలమధు, డాక్టర్ భానుప్రసాద్, భాస్కరరావు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

1/70 చట్టంపై స్పీకర్ వ్యాఖ్యలు సరికావు

మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణి

విశాలాంధ్ర - జియ్యమ్మవలస: రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు 1/70 చట్టంపై చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగ వ్యతిరేకమని గిరిజనుల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం ఆమె చినమేరంగి గ్రామం తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ఉన్న భూములతో పాటు అటవీ భూముల్లో లభించే ఫల సాయం పూర్తిగా గిరిజనులకే చెందాలనే ఉద్దేశంతో చేసిన చట్టం 1/70 అని అన్నారు. అటువంటి చట్టంలో మార్పులు చేయాల్సిన అవసరం ఉందని స్పీకర్ అయ్యన్న పాత్రుడు చేసిన వ్యాఖ్యలు తీవ్ర ఆందోళన కలిగించే విషయమని ఆమె అన్నారు. దీనిని కూటమి ప్రభుత్వంలో ఉన్న రాజకీయ పార్టీలు తప్ప అన్ని రాజకీయ పార్టీలు గిరిజన జెఏసిలు తీవ్రంగా వ్యతిరేకించి బంద్ ను ప్రకటించాయన్నారు. దీనిపై గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి వైసిపిపై నిందారోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందని ఆమె ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మలక్ష్మీపురం ఎంపిపి దీనమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత

విశాలాంధ్ర - ఎటపాక: ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలకు, బ్యాంకు వినియోగదారులకు ఎటపాక మండలం గన్నవరంలో కళాకారులు కళాజాత ద్వారా అవగాహన కల్పించారు. నాబార్డ్ వారి ఆర్థిక సహాయంతో భారతీయ స్టేట్ బ్యాంక్ తుని రీజనల్ మేనేజర్ ఆదేశానుసారం తోటపల్లి ఎస్‌బిఐ బ్రాంచ్ మేనేజర్ రామకృష్ణ పర్యవేక్షణలో ఆర్థిక అక్షరాస్యత అవగాహనపై రాజమహేంద్రవరం విభూతి బ్రదర్స్ కళాజాత బృందం వారిచే మెజీషియన్ మ్యాజిక్ షో, వీధి నాటిక, జానపద గీతాలు, హాస్యవల్లరితో ప్రజలను ఆకట్టుకునేలా వివరించారు. బ్యాంకు స్కీమ్స్, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకం, 436 ప్రధానమంత్రి జీవన్ జ్యోతి, 20 ఎస్‌బిఐ జనరల్ ఇన్సూరెన్స్ వెయ్యి రూపాయలు, ఎన్పీఎస్ వాత్సల్య పీఎం విశ్వకర్మ లోను ముద్ర రుణాలు తదితరాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందుకూరి స్వర్ణ, వీవోఏలు బేబి, గ్రామ పెద్దలు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన నాక్ బృందం

విశాలాంధ్ర - పార్వతీపురం: జిల్లాకేంద్రంలో గల శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలను నాక్ బృందం(జాతీయ అంచనా గుర్తింపు కౌన్సిల్ బృందం) బుధవారం ఉదయం సందర్శించింది. నాక్ బృందం చైర్మన్ డాక్టర్ ఎస్.సత్యనారాయణ (తెలంగాణ), మెంబర్ కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రకాంత్ యత్నూర్ (కర్ణాటక), మెంబర్ డాక్టర్ సుభాష్ వద్దుల (మహారాష్ట్ర)తోపాటు రీజనల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.శోభారాణి కళాశాలకు రాగా వారికికళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ బి.శాంతకుమారి, విభాగాల అధిపతులు, అధ్యాపకులు ఘన స్వాగతం పలికారు.

ఎన్‌సిసి క్యాడెట్లు గార్డ్ ఆఫ్ హానర్ తెలియ జేశారు. కళాశాలలో ప్రిన్సిపాల్, ఐక్యూఏసి కోఆర్డినేటర్, విభాగాల అధిపతులు, అధ్యాపకుల ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వీక్షించి, ముఖాముఖి నిర్వహిం చారు. కళాశాలలో ఉన్న లైబ్రరీ, లేబరేటరీ, కంప్యూటర్ ల్యాబ్,క్రీడా మైదానం, గ్రీనరీ, పచ్చదనం పరిశుభ్రత, అన్ని రకాల మౌలిక సదుపాయాలను పరిశీలించారు. కళాశాలలో విద్యార్థుల చేపట్టిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను పర్యవేక్షించారు. పూర్వవిద్యార్థుల నాయకులతో, పూర్వ విద్యార్థులతో మాట్లాడారు.

ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ వంటి సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలను పరిశీలించారు. కళాశాలలో యోగా, కంప్యూటర్, ప్లేస్మెంట్ సెల్, కెరీర్ కౌన్సిలింగ్ కేంద్రం, విద్యార్థులతో ముఖాముఖి తదితర అంశాలను పరిశీలించారు. రెండు రోజులపాటు కళాశాలలో పలు అంశాలను పర్యవేక్షణ చేయడం జరుగుతుందని నాక్ బృందం సభ్యులు తెలిపారు. వారు కోరిన అన్ని అంశాలను పూర్తి ఆధారాలతో సమగ్రంగా ప్రిన్సిపాల్, ఐక్యూఏసి కోఆర్డినేటర్, అధ్యాపకులు అందజేస్తున్నారు. కళాశాలలో తరగతులను, విద్యార్థుల ల్యాబ్ పరీక్షలను, వారినైపుణ్యతను నాక్ బృందం పరిశీలి ంచింది. పలువురు పూర్వ విద్యార్థులు కూడా హాజరై గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిని వివరించారు.

అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

విశాలాంధ్ర- సీతంపేట: మంగళగిరిలో బుదవారం నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో రాష్ట్రంలో పలు ప్రాంతాల నుంచి వచ్చినవారు తమ సమస్యలు తెలియచేశారు. పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అర్జీలు స్వీకరించారు. తక్షణ పరిష్కారం అవసరమైన సమస్యలపై అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని తెలిపారు.

ఆర్ఓఎఫ్ఆర్ సర్వేయర్ ఆకస్మిక మృతి

విశాలాంధ్ర - పాడేరు: పాడేరు ఐటీడీఏలో ఆర్ఓఎఫ్ఆర్ సెక్షన్‌లో సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న చెండా బాలకృష్ణ విశాఖపట్నం కింగ్ జార్జ్ ఆస్పత్రిలో బుధవారం ఆకస్మికంగా మృతి చెందారు. సోమవారం సాయంత్రం విధులు ముగించుకొని ఇంటికి రాగానే హఠాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో హుటా హుటిన విశాఖపట్నం కింగ్ జార్జ్ ఆసుపత్రికి తరలించగా అక్కడ మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నప్పటికీ పరిస్థితి విషమించి బుధవారం మధ్యాహ్నం మృతి చెందాడని కుటుంబీకులు తెలిపారు. నేడు పెదబయలు మండలం బంగ్రోత్ పుట్టు స్వస్థలంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబీకులు తెలిపారు. మృతునికి భార్య పిల్లలు ఉన్నారు. బాలకృష్ణ మృతితో ఐటిడిఏ అధికారులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



విశాలాంధ్ర
పేజి : 3
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
గురువారం 13, ఫిబ్రవరి 2025

గర్భిణీలకు అంకిత భావంతో సేవలందించాలి

జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావు

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం/బెలగాం : గర్భిణీల ఆరోగ్య శ్రేయస్సే ధ్యేయంగా అంకితభావంతో పనిచేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావు పేర్కొన్నారు. తాడికొండ పిహెచ్సీ బుధవారం సందర్శించి ఆసుపత్రిలో వైద్య సేవల తీరు పరిశీలించారు. పిఎంఎస్ఎంఎ కార్యక్రమంలో గర్భిణీలకు నిర్వహించిన ఆరోగ్య తనిఖీలు, పరీక్షల వివరాలు, హీమోగ్లోబిన్ శాతం నివేదికలు పరిశీలించారు. గర్భిణీలతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. పలు ఆరోగ్య సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా రక్తహీనతగా గుర్తించిన మారుమూల గిరిజన గ్రామాలకు చెందిన 10 మంది గర్భిణీలను డిఎంహెచ్ఓ దత్తత తీసుకొని వారికి పోషకాహార కిట్లు అందజేశారు. ప్రతీ రెండు వారాలకు వారి హీమోగ్లోబిన్ శాతం, ఆరోగ్య వివరాలు స్వయంగా పరిశీలించి పర్యవేక్షణ చేస్తానని తెలియజేసారు. అలాగే వైద్యాధికారులు రక్తహీనత ఉన్న గర్భిణీలను దత్తత తీసుకొని స్వయంగా ఆరోగ్య పర్యవేక్షణ చేయాలని పిలుపునిచ్చారు. గిరిశిఖర గ్రామాల గర్భిణీలను ప్రసవ తేదీలకు ముందుగానే గర్భిణీ వసతి గృహాల్లో చేర్చాలన్నారు. సమిష్టి కృషితో గర్భిణీలకు ఉత్తమమైన సేవలు అందించాలన్నారు. అనంతరం ఫీడర్ అంబులెన్స్ వాహన సేవలపై ఆరా తీశారు. ఆరోగ్య తనిఖీలు పూర్తి చేసుకొని తాడికొండ పిహెచ్సీ నుండి మారుమూల స్వగ్రామానికి ఫీడర్

అంబులెన్స్ లో వెళుతున్న గర్భిణీ ఆరోగ్య స్థితిని మార్గ మధ్యమంలో ఆయన పరిశీలించారు. అనంతరం తోలుఖర్జ గ్రామంలో ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల ఆరోగ్య వివరాలపై అడిగి తెలుసుకొని డీవార్మింగ్ డే జరిగిన తీరుపై సిబ్బందిని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ బుద్దేశ్వరరావు, డాక్టర్ అభిలాష్, డిఎస్ఓ శంకర్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

కళాశాలలో గుర్తింపు కోసం నాక్ బృందం పర్యటన

విశాలాంధ్ర - పార్వతీపురం: కళాశాలలో విద్యాప్రమాణాలు, నాణ్యమైన విద్యను అందిస్తున్న తీరు, మౌలిక సదుపాయాలు పరిశీలన, క్రమశిక్షణ,బోధనపనితీరు, విద్యార్థులు స్పందన,ఆన్లైన్ విద్యా విధానం, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాలను పరిశీలించడానికి బెంగళూరు నుండి నాక్ బృందం పర్యటనకు విచ్చేసినట్లు రీజనల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.శోభారాణి తెలిపారు. బుధవారంనాడు జిల్లా కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆమె సందర్శించారు. నాక్ కోసం ఆన్లైన్లో కళాశాల నిర్ణీత ప్రొఫార్మాలో దరఖాస్తుచేసుకోగా అర్హత సాధించిన పిదప నాక్ బృందం సందర్శనకు విచ్చేసినట్లు తెలిపారు. శ్రీవెంకటేశ్వర ప్రభుత్వడిగ్రీకళాశాలకు ముగ్గురు సభ్యుల గల నాక్ బృందం బుధ,గురువారాల్లో పర్యటించి అన్ని అంశాలను పరిశీలన చేయడంతోపాటు కళాశాల ప్రిన్సిపాల్ తో, ఐక్యూఏసి కోఆర్డినేటర్ తో, విభాగాల అధిపతులైనఅధ్యాపకులతో, విద్యార్థులతో, పూర్వ విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కళాశాలలో అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తుందన్నారు. రెండు రోజులు పాటు అన్ని అంశాల పరిశీలించిన పిదప కళాశాలకు గ్రేడ్ ప్రకటిస్తుందని తెలిపారు. ఈటీంలో ఒక వైస్- చాన్స్ లర్, యూనివర్సిటీ ప్రొఫెసర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఉండి పర్యవేక్షణ చేసి పరిశీలన చేస్తారని తెలిపారు. నాక్ బృందం గ్రేడింగ్ తో కళాశాలలోమరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించడానికి అవకాశం ఉంటుందన్నారు. జోన్ 1 డిగ్రీ కళాశాలలో బోధన, పరీక్ష ఫలితాలు, కొత్త కళాశాలలు, గతంలో నాక్ బృందం పర్యటనలో ప్రకటించిన గ్రేడ్లు తదితర అంశాలను వివరించారు. ఆమెతోపాటు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ బి శాంతకుమారిలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయ గౌరీని గెలిపించాలి

విశాలాంధ్ర - కొయ్యూరు: ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ బలపర్చిన పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయ గౌరీకి మొదట ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అల్లూరి జిల్లా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వై అప్పలనాయుడు కోరారు. బుధవారం కొయ్యూరు మండలం పెద్ద మాకవరం జి టి డబ్ల్యూ ఏ గర్ల్స్ పాఠశాల, నడి పాలెం, శరబన్నపాలెం జి టి డబ్ల్యూ ఏ బాయ్స్ పాఠశాలలో విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు. కరపత్రాలు పంచడం జరిగిందన్నారు. సీఐటీయూ అల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు వై.అప్పలనాయుడు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల కోసం పోరాడే వారిని గెలిపించాలని, ఉద్యమాలు పనిచేసే వారిని గెలిపిస్తే మన సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తారని అన్నారు. మన అందరి తరఫున నికరంగా నిలబడ్డారంటే అది పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మాత్రమే అని అన్నారు. శాసన

మండల్లో మన సమస్యలపై గళం ఎత్తే వారు, మన పోరాటాలకు అండగా నిలబడే వారు, మన కష్టసుఖాల్లో పాలుపంచుకునే వారు, అన్ని సమస్యల పైన పట్టించుకునేవారు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మాత్రమే కాబట్టి యుటిఎఫ్ బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులందరికీ విజ్ఞప్తి చేశారు.

పాఠకుల మనసులో శ్రీరామూర్తికి చెరగని ముద్ర

విశాలాంధ్ర - బెలగాం : మధ్య తరగతి కుటుంబాల జీవితాలను కథలుగా మలచడం ద్వారా పి.వి.బి శ్రీరామమూర్తి పాఠకుల మనసులలో చెరగని ముద్ర వేశారని ప్రముఖ సాహితీవేత్త గంటేడ గౌరునాయుడు అన్నారు. పి.వి.బి శ్రీరామమూర్తి మృతికి సంతాప సూచకంగా బుధవారం నాడు స్థానిక వేదాంత కళాశాలలో సంస్మరణ సభ జరిగింది. డా. మంచిపల్లి శ్రీరాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత బెలగాం భీమేశ్వరరావు మాట్లాడుతూ కథా రచయితగా, ఉపాధ్యాయునిగా శ్రీరామమూర్తి పార్వతీపురం ప్రాంతానికి చేసిన సేవలు మరువరానివని అన్నారు. మరో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత నారంశెట్టి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ శ్రీరామమూర్తి ఉత్తమ వ్యక్తిత్వం కలిగి వుంటూ శిష్యులెందరినో ఉన్నత స్థాయికి చేర్చిన మంచి ఉపాధ్యాయులు అని అన్నారు. పార్వతీపురానికి చెందిన కవులు, రచయితలతో పాటు మాస్టారి శిష్యులు హాజరయిన ఈ సమావేశంలో సినీ గీతరచయిత తుంబలి శివాజీ, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి

ఎస్. మురళీమోహన్, సిరికి స్వామినాయుడు, చింత అప్పలనాయుడు, పాలకొల్లు రామలింగస్వామి, మల్లిపురం జగదీశ్, పక్కి రవీంద్రనాథ్, తేజోమూర్తుల ప్రకాశరావు, బి.వి పట్నాయక్, జి. రాజు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి, జీకే వీధి మండలాలలో కలెక్టర్ సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర - చింతపల్లి : - చింతపల్లి, జీకే వీధి మండలాలలో బుధవారం సుడిగాలి పర్యటన చేసిన అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తాజంగి గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో మ్యూజియం నిర్మాణ పనులను పరిశీలించారు. అదే క్రమంలో తాజంగి సచివాలయం వద్ద, మ్యూటేషన్ చేయవలసిన ల్యాండ్ రికార్డ్స్ ను స్థానిక వీఆర్వో ను అడిగి వివరాలు తెలుసుకుని ఆ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం జలాశయం (డ్యామ్) ను పరిశీలించి ఆయకట్టు, మరమ్మత్తుల గురించి ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి ద్విచక్ర వాహనంపై సప్పిడి మెట్ట గ్రామానికి వెళ్లి గ్రామస్తులకు రహదారి నిర్మాణమునకు హామీ ఇచ్చారు. వారితోపాటు స్థానిక తహసిల్దార్ రవికుమార్ ఎంపీడీవో శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ అధికారి లోకేష్, వీఆర్వో, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

ఎమ్మెల్యే విజయ్ చంద్ర

విశాలాంధ్ర, పార్వతీపురం: నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి సారించి గ్రీవెన్స్ నిర్వహిస్తూ వారి వినతులను శ్రద్ధగా విని అధికారులదృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలిపారు.ప్రజల సమస్యలను పరిష్కరించే వేదికగా తన క్యాంపు కార్యాలయంలో ఉదయం, సాయంత్రం వేళల గ్రీవెన్స్ నిర్వహించి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, పార్వతీపురం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని చెప్పారు. ప్రజల సమస్యలను సావధానంగా విని సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.